https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
పేజీలు : 12    గురువారం అక్టోబర్ 19-2023    https://vijayamdaily.com

# బతుకమ్మ మన పూల పండగ





- మన ఆత్మ గౌరవం ను కాపాడింది సీఎం కేసీఆర్
- ఖమ్మం అంటే అభివృద్ధికి గుమ్మం
- మన నగరంను మనమే అభివృద్ధి చేసుకున్నాం
- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ, ఆయన కుటుంబ సభ్యులు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

బతుకమ్మ మన పూల పండగ, మన మహిళల పండుగ అని పూలను పూజించే గొప్ప సంస్కృతి కలిగిన పండుగ బతుకమ్మ అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.ఖమ్మం నగరంలోని పలు డివిజన్ లలో ఎర్పాటు చేసిన అట్ల బతుకమ్మ వేడుకల్లో మంత్రి దంపతులు పువ్వాడ అజయ్ కుమార్, పువ్వాడ వసంత లక్ష్మీ, కోడలు సాయి శిరిని లు పాల్గొన్నారు. నగరంలోని 8, 11, 14, 22, 25, 26, 29, 30, 34, 36, 44, 46, 55వ డివిజన్ లలో ఎర్పాటు చేసిన అటుకుల బతుకమ్మలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. అట్ల బతుకమ్మ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇంతలా పండుగ జరుపుకుంటున్నాం అంటే అందుకు కారణం సీఎం కెసిఆర్  అని, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ..

మీగతా 2లో..

# మేమిద్దరం ఒక్కటే..!

- పాలేరైనా, ఖమ్మమైనా మాకు రెండు కళ్లు
- శ్రేణులకు ఎప్పుడూ అండగా ఉంటాం
- కాంగ్రెస్ విజయమే మా ఉమ్మడి లక్ష్యం
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఏ కష్టమొచ్చినా మేమున్నాం: మాజీ ఎంపీ పొంగులేటి
- ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ నాయకుల సమావేశం





# ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న నగరం..

- అంత వేగంగా అభివృద్ధి చేశాను..
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగరం 12వ డివిజన్ నందు ధూళిపాళ్ళ నాగేశ్వర రావు(డీఎన్ఆర్) అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న నగరం.. అత్యధిక సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఉండటానికి ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఇక్కడ 10వేల లోపు ఉండే గజం నేడు రూ.30 వేలకు పైగా పలకడం ప్రజల ఆస్తుల విలువలు పెరిగినట్లు అయిందని, ఇది కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్ పై ఖర్చు చేయడం ద్వారానే సాధ్యమైంది అన్నారు. గతంలో ఇంటింటికీ 25 వేల నల్లా కనెక్షన్స్ ఉంటే అవి నేడు 75 వేలకు పెంచడం జరిగిందని, కేవలం 7 ఓవర్ హెడ్ ట్యాంక్ లు ఉండగా నేడు వాటిని 27 కు పెంచడం జరిగిందని,  కేవలం త్రాగునీటి కోసమే రూ.300 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

# ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న నగరం..

(మొదటిపేజీ తరువాయి..)

మురుగు నీటి నిల్వ కేంద్రంగా ఉన్న లకారం నేడు ప్రజలకు ఆహ్లాదంతో పాటు పార్కులు, జిమ్ లు ఏర్పాటు చేసి ఆరోగ్యంను అందించే విధంగా చేశామని అన్నారు. ఖమ్మంలో విద్యా, వైద్య రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దినం అని అన్నారు. ఒకప్పుడు ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తప్ప ఏమీ లేని పరిస్థితుల్లో నుండి సామాన్య విద్యార్థులకు సైతం ప్రభుత్వ వైద్య కళాశాలను ఇక్కడ తీసుకురాగలిగినం అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా వస్తారు.. కానీ మనకు ఎం చెయ్యాలి, ఎం చేస్తే ప్రజలకు ఉపయోగపడతాయి అనే కమిట్మెంట్ ఉన్న నాయకుడు అవసరం అన్నారు. విడువడిన తెలంగాణలో ఖమ్మం జిల్లాలో కూడా శాంతి భద్రతలు పటిష్టంగా ఉండాలనే ఉద్దేశంతో ఖమ్మం జిల్లాను పోలీస్ కమిషనరేట్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఅర్ దగ్గర పట్టుబట్టి కమిషనరేట్ ను చేసుకున్నామని గుర్తు చేశారు. అనేక సదుపాయాల కల్పన అనంతరం నేడు ఖమ్మం గ్రోత్ సెంటర్ గా నిలిచిందని, హైద్రాబాద్ తరువాత ఖమ్మం ఆ స్థాయిలో అభివృద్ధి చెందింది అని పేర్కొన్నారు. ఇక్కడ ఐటీ హబ్ ద్వారా జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి కేసీఅర్ చేసిన మంచి పనులు మనం తలచుకుని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ను గెలిపించాలని కోరారు చేశారు. ఒకప్పుడు కరెంట్ ఉండేదా.. ఎప్పుడూ వస్తుందా అని కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురుచూసే వారు.. కానీ నేడు రెప్పపాటున కూడా కరెంట్ పోటంలేదు అంటే ఇది మనం సాధించిన ప్రగతి అని అన్నారు. రాష్ట్రంలో 2500 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే నేడు రాష్ట్రంలో 10వేల ఎంబీబీసీ సీట్లు అందుబాటులో ఉన్నాయని, తద్వారా పేద, సామాన్యుల విద్యార్థులు కూడా వైద్య విద్యలో ఉన్నత స్థానాలకు వెళ్ళడానికి అవకాశం కల్పించారని అన్నారు. ఖమ్మం అనేక నగరాలకు ధీటుగా నిలిచి, ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిపిన అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో విజ్ఞులైన మీరంతా మళ్లీ బీఆర్ఎస్ వైపే నిలిచి ఇక్కడ నన్ను, అక్కడ కేసీఅర్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండబాల కోటేశ్వర రావు, కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, కట్టా కృష్ణార్జున రావు, వనమా విశ్వేశ్వర రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, పోటు సుబ్బారావు, వజినేపల్లి శ్రీనివాస్, జట్ల కృష్ణయ్య, తాతా ప్రసాద్, వల్లభనేని రామారావు, శ్రీకాంత్, సరిపుడి గోపి తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బావుసింగ్

**ఏన్కూరు, అక్టోబర్ 18(విజయం న్యూస్):**



ఖమ్మం జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏన్కూర్ మండలం గార్లఒడ్డు గ్రామానికి చెందిన గుగులోత్ బావుసింగ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.సుధాకర్, జిల్లా అధ్యక్షులు సురేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బావుసింగ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 ను జిల్లాలో బలోపేతానికి కృషి చేస్తానని, ఆర్టిఐపై అవగాహనా కార్యక్రమాలు చేపడతానని, సమాచార హక్కు చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. తనపైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యత అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, జిల్లా అధ్యక్షులు సురేష్, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పార్టీ గెలుపుకు కృషి చేయాలి

## - వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్

**ఏన్కూరు, అక్టోబర్ 18(విజయం న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ గెలుపు నాకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో దిశా జిల్లా కమిటీ సభ్యులు బాధావత్ బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ.. మండలంలో బిఆర్ఎస్ పార్టీ కేడర్ అద్భుతంగా పనిచేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో తలపండిన నాయకులు ఉన్నప్పటికీ వారికి దీటుగా యువ నాయకులు ఉత్సాహంతో అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఇదే విధంగా మండల కేడర్, నాయకులు పనిచేసి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి అందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, ఎంపీటీసీలు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సరోజినీ, సర్పంచులు చిర్రా రుక్మిణి, భూక్య విజయకుమారి, భూక్య కాంతి బాలాజీ, భూక్య శివ, ఉప సర్పంచులు నామ వెంకయ్య, వేముల రమేష్ బాబు, సొసైటీ డైరెక్టర్ ఇంజం పుల్లయ్య, నాయకులు యంద్రాతి మోహన్ రావు, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, పఠాన్ జలాల్ ఖాన్, పిల్లలమర్రి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, కృష్ణ, శంకర్, నజీర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

(వైరా-విజయం న్యూస్ )



వైరా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాలుగవ రోజు బుధవారం శ్రీ మహాలక్ష్మీ దేవి అమ్మ వారి అలంకారం సందర్భంగా స్థానిక లికోదండరామాలయంలో మహిళా భక్తుల చే ఘనంగా కుంకుమ పూజలి నిర్వహించారు. అదే విధంగా పూజలో భాగంగా..లివైరా కోదండరామలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు, రాజ్యలక్ష్మి. మిట్టపల్లి నాగేశ్వరరావు, అనురాధలి దంపతులు పీటల మీద కుర్చుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

# మేమిద్దరం ఒక్కటే..!

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



"నాకు ఖమ్మం అయినా... పొంగులేటికి పాలేరు అయినా.. మేము ఇద్దరం ఒక్కటే..మాకు ఇద్దరికి ఒక్క నియోజకవర్గంతోనే సమానం. అక్కడ ఆయన, ఇక్కడ నేను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఇద్దరం ఒక్కటిగా ముందుకెళతాం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి' అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడారు. పాలేరుకు పెద్ద పాలేరుగా ఉంటానన్న మాట నిలుపుకున్నానని, ఇప్పుడు రెడ్డి కూడా అదేరకంగా అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా ఇన్నేళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నామని, భవిష్యత్తులోనూ ఇదే పద్ధతిని పాటిస్తామని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అనేకమంది రెచ్చగొడతారని, ఎలాంటి పట్టింపులకు పోకుండా కాంగ్రెస్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికారం లేకున్నా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనేక కేసులతో భయభ్రాంతులకు గురిచేసినా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని అభయమిచ్చారు. కాంగ్రెస్ లో అంతా సమిష్టిగా పనిచేసి నిరంకుశ ప్రభుత్వానికి చెంపపెట్టులాగా విజయం అందించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ మాయమాటలతో ఇన్నేళ్లు పాలన సాగించారని విమర్శించారు. అధికార మదం నెత్తికెక్కి అహంకారంతో వ్యవహరిస్తున్న కేసీఆర్ ను ఇంటికే పరిమితం చేయాలని కోరారు. జై కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్ అంటూ తుమ్మల, పొంగులేటి నినాదాలు చేసి శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ మన పూల పండగ

(మొదటిపేజీ తరువాయి..)



మన ఆత్మ గౌరవం ను కాపాడారని అన్నారు. ఖమ్మం అంటే అభివృద్ధికి గుమ్మం అని, మన నగరం ను మనమే అభివృద్ధి చేసుకున్నామని ఇంతకు రెండింతలు అభివృద్ధి చేసుకుందామని అన్నారు. నగరంలోని అన్ని ప్రధాన రహదారులు అన్ని వెడల్పు చేసుకున్నామని, అక్కడ సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశామన్నారు. 2018 ఎన్నికల్ల సమయంలో కేటీఆర్ గారు వచ్చి గాంధీ చౌక్ నందు పంజరంలో ఉన్న గాంధీ విగ్రహానికి విముక్తి కల్పించాలని చెప్పారు. అభివృద్ధి పథంలో నడుస్తున్న ఖమ్మం నగరాన్ని ఇతరులను గెలిపించి కొనసాగుతున్న అభివృద్ధికి అడ్డు పడొద్దు అనుకుంటే మళ్ళీ మన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహిళలందరికీ మరోసారి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, పసుమర్తి రాంమోహన్, గోళ్ళ వెంకట్, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, ముక్కాల కమల, మోతారపు శ్రావణి సుధాకర్, పల్లా రోజ్ లీన, సరిపుడి రమాదేవి సతీష్, కూరాకుల వలరాజ్, పాలేపు విజయ రమణ, నాయకులు యర్రా అప్పారావు, పగడాల నాగరాజు, దేవభక్తుని కిషోర్ బాబు, తోట వీరభద్రం, పత్తిపాక రమేష్, కనకం భద్రయ్య, బోల్లేపల్లి విజయ్ ఆదిత్య, ముక్కాల రాజేష్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరగకుండా చూడండి

## సెక్టార్ అధికారులు, పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్




**ఖమ్మం, అక్టోబర్ 18(విజయం న్యూస్):**

ఎన్నికల విధులు కీలకమయినవని, ఏ దశలోనూ పొరపాట్లు జరగకుండా, పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సంఘంచే జారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్ లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, సిపిఓ ఏ. శ్రీనివాస్, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ గెలుపే లక్ష్యం..

- సమన్వయంతో ముందుకు సాగాలి
- రేయింబవళ్లు శ్రమించాలి
- మ్యానిఫెస్టోకు బ్రహ్మరథం
- మాయ మాటలు నమ్మొద్దు
- గ్యారంటీలకు వారంటీ లేదు



**ఖమ్మం, అక్టోబర్ 18(విజయం న్యూస్):**

బీఆర్ ఎస్ మ్యానిఫెస్టో కు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం నెహ్రూ నగర్ లోని స్వగృహంలో బుధవారం సింగరేణి ముఖ్య నేతలు, సమన్వయ కమిటీ సభ్యులతో నామ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో దూరదృష్టి తో మ్యానిఫెస్టో ను అత్యద్భుతంగా రూపొందించారని పేర్కొన్నారు.దీనిని ఇంటింటికి తీసుకెళ్లి, విస్తృత ప్రచారం కల్పించి, అభ్యర్థి మదన్ లాల్ విజయానికి బాటలు వేయాలని కోరారు. తమ మధ్య ఉన్న చిన్న చిన్న పొరపొచ్చాలను వదిలి, అభ్యర్థి గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగాలన్నారు. అందర్నీ కలుపుకొని, సమైఖ్యంగా ప్రత్యర్థిని ఎదుర్కోవాలన్నారు. మదన్ లాల్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని,మంచి మెజార్టీ కోసం రేయింబవళ్లు శ్రమించాలని అన్నారు. ఎన్నికల రూట్ మ్యాప్ తో ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసికెళ్లి, ప్రజల్ని కార్యోన్ముఖుల్ని చేయాలన్నారు. ఎన్నికలప్పుడు వచ్చి కనిపించే వారి మాయ, మోసపు మాటలు నమ్మొద్దని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని , కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అయిన తర్వాత రెట్టించిన ఉత్సాహంతో మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఆరు గ్యారంటీలకు వారంటీ లేదని, వారిని విశ్వషించాల్సిన అవసరం లేదని నామ కొట్టిపారేశారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, వైరా అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ , రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, సింగరేణి ఎంపీపీ శకుంతల, చీమలపాడు సర్పంచ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు

# సామాన్యపౌరులతో పాటు ట్రాన్స్ జెండర్స్‌కు ఉపాధి కల్పన



**ఖమ్మం, అక్టోబర్ 18(విజయం న్యూస్):**

సామాన్య పౌరులతో పాటు ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా ఉపాధికల్పనలో అవకాశాలు ఇచ్చి, సమాజంలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఈ నెల 15వ తేదీన వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ఆఫీసు సబార్డినేట్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న గట్టుసింగారం గ్రామానికి చెందిన, ప్రస్తుతం వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న బత్తుల వీరన్న, లక్ష్మీ దంపతుల కుమార్తె ట్రాన్సజెండర్ బత్తుల శ్రీవాణి, జిల్లా కలెక్టర్ ని సంప్రదించి, ఉపాధికి ఉద్యోగకల్పన చేయాల్సిందిగా విన్నవించుకున్నారు. బత్తుల శ్రీవాణి విన్నపానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ఆమె విద్యార్హత ననుసరించి ఖమ్మం వైద్య కళాశాలలో ఆఫీసు సబార్డినేట్‌గా నియమించడం జరిగింది.



# అక్రమంగా గ్రావెల్ తరలించే భూమి ఫారెస్ట్ పరిధిలో లేదు

## రెవెన్యూ పరిధిలో ఉంటుంది..

## స్పష్టం చేసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని

**(పినపాక-విజయంన్యూస్)**

అక్రమంగా గ్రావెల్ తరలించిన ల్యాండ్ మా ఫారెస్ట్ ల్యాండ్ క్రిందకి రాదంటూ పినపాక మండల ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ తేజస్విని తెలిపారు. గురువారం విజయం పత్రికలో 'ఏజెన్సీలో మాయమైపోతున్న గ్రావెల్' అనే కథనం ప్రచురితం కాగా, ఈ కథనానికి స్పందించిన మండల ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక మండలంలోని జానంపేట పక్కనే గల ఎస్టి కాలనీ నుండి ఏడుళ్ల బయ్యారం పెట్రోల్ బంకుకు తరలించిన గ్రావెల్ కు సంబంధించిన ల్యాండ్ మా ఫారెస్ట్ కు సంబంధించింది కాదంటూ పినపాక మండల ఎఫ్ఆర్ఓ తేజస్విని తెలియజేశారు. అది రెవెన్యూ పరిధిలోకి వస్తుందంటూ పూర్తి సమాచారం కోసం రెవెన్యూ వ్యవస్థను సంప్రదించవలసిందిగా తెలిపారు. కొద్ది కాలం క్రితం ఇదే విషయం తమకు తెలిసిందని, దదీంతో మా బృందంతో వెళ్లి తనిఖీ చేసామని, ఇది ఫారెస్ట్ కు సంబంధించిన ల్యాండ్ కాదని రెవిన్యూ కి సంబంధించిన ల్యాండ్ అని తెలియజేశారు. దీనిపై తక్షణమే పినపాక మండల ఎమ్మార్వో వీరభద్ర ప్రసాద్ . చర్య తీసుకొని అక్రమంగా తరలించిన గ్రావెల్ ను సీజ్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. గవర్నమెంట్ కు ఆదాయాన్ని సమకూర్చే సహజ వనరులను దోచుకెళ్లే దళారును అరికట్టాలని అటువంటి వారిపై తక్షణమేచర్య తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# బిఆర్ఎస్ తీరుపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు రామనాథం

**(పినపాకల-విజయం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితిగా ఉన్న పార్టీ పేరును భారతీయ రాష్ట్ర సమితిగా పేరు మార్చినప్పుడే మీ పార్టీ ప్రజల్లో అస్తిత్వాన్ని కోల్పోయింది అని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి మీరు పెట్టే సంక్షేమ పథకాలను ప్రజలు ఎవరు నమ్మరని 2018 లో ఇచ్చిన ఏ ఒక్క ఆమెని కూడా పూర్తి చేయలేదని మరల ఎలక్షన్లు వచ్చినప్పుడు అదే మానిఫెస్టోను ఎంతో కొంత పెంచి ప్రజలను మభ్యపెట్టి తప్పుడు ప్రచారాలతో 2023లో కూడా అధికారంలోకి రావాలని మీరు చేసే విశ్వ ప్రయత్నాన్ని ప్రజలు ఓట్ తో బుద్ధి చెప్పే రోజు తొందరలోనే ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వారి మంత్రులు, ఎమ్మెల్యేలు కమిషన్లు భూకబ్జాలు చేయటంలో ప్రజల్లో ముందున్నారని కిందిస్థాయి నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీసీ బందు, దళిత బంధు, ప్రజలకు అందాలంటే సొంత పార్టీ నాయకులకే తప్ప నిజమైన నిరుపేదలకు అందలేదని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామనాథం తెలియజేశారు.

# కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్‌కే వస్తుంది




**- అందరు సంయమనం పాటించండి**
**- కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**(కొత్తగూడెం-విజయంన్యూస్)**

పొత్తులో భాగంగా కొత్తగూడెం అసెంబ్లీ సిట్ సిపిఐ కు కేటాయిస్తున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలవరపడ వద్దని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. చుంచుపల్లి లోని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు మాజీ ఎంపి, టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్కడ పోటి చేసిన గెలవడం ఖాయమని, కొత్తగూడెం అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ వదులుకోదని అధిష్టానం టికెట్ ను ఎవరికీ ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి కనకరాజు, లింగం పిచ్చిరెడ్డి, జానకి రెడ్డి, శివారెడ్డి, లాయర్ గంగాధర్, రామ్ లక్ష్మణ్, నాగేశ్వరావు, భాగం మోహన్ రావ్, బానోత్ రాంనాధం, కనకరాజు, సుబ్బారెడ్డి, మహిళా నాయకురాళ్లు జరినా, భద్రమ్మ, హైమవతి, రాజ్యలక్ష్మి, శ్రీలతరెడ్డి, మైనార్టీ నాయకులు ఖయ్యుమ్, ఖలీల్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్నారు.కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్ కే వస్తుంది

**అందరు సంయమనం పాటించండి**
**కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

పొత్తులో భాగంగా కొత్తగూడెం అసెంబ్లీ సిట్ సిపిఐ కు కేటాయిస్తున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలవరపడ వద్దని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. చుంచుపల్లి లోని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు మాజీ ఎంపి, టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్కడ పోటి చేసిన గెలవడం ఖాయమని, కొత్తగూడెం అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ వదులుకోదని అధిష్టానం టికెట్ ను ఎవరికీ ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి కనకరాజు, లింగం పిచ్చిరెడ్డి, జానకి రెడ్డి, శివారెడ్డి, లాయర్ గంగాధర్, రామ్ లక్ష్మణ్, నాగేశ్వరావు, భాగం మోహన్ రావ్, బానోత్ రాంనాధం, కనకరాజు, సుబ్బారెడ్డి, మహిళా నాయకురాళ్లు జరినా, భద్రమ్మ, హైమవతి, రాజ్యలక్ష్మి, శ్రీలతరెడ్డి, మైనార్టీ నాయకులు ఖయ్యుమ్, ఖలీల్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



## కూసుమంచిలో ఘనంగా కుంకుమ పూజలు

**ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండలం గ్రామంలో కౌండిన్య దళం గౌడ్ సంఘం బజార్ ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద బుధవారం నాలుగో రోజు మహాలక్ష్మి ధనలక్ష్మిగా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంకొండ నాగన్న, సరస్వతి వారి కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరోజు అమ్మవారికి మూడుసార్లు పూజా హారతి, మహా కుంకుమ పూజతో ప్రతి మహిళా భక్తులు దేవుని కోరికలు కోరుకున్నారు. అనంతరం దుర్గామాత మండపం వద్ద కుంకుమ పూజ కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. ప్రజలందరికి దేవీ నవరాత్రులు, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద నాగులు గౌడ్ మంద నాగేశ్వరరావు గౌడ్ (సీఎం), మంద ప్రసాదు గౌడ్, మంద శేఖర్, మంద రాంబాబు గౌడ్, మంద చిన్న వెంకన్న గౌడ్, విష్ణు గౌడ్, అరవపల్లి సాయి గౌడ్, అరవపల్లి ఉదయ్ గౌడ్, పెద్ద వెంకన్న గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

**- బయ్యారం మండలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మూకుమ్మడి రాజీనామాలు**
**- త్వరలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం**
**- బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతున్న వైనం**

**(ఇల్లెందు-విజయంన్యూస్)**

ఇల్లందు నియోజకవర్గంలోని అధికార బీఆర్ఎస్ పార్టీకి వరుసగా దెబ్బ మీద దెబ్బబడుతుంది. పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడుతున్నారు. ప్రత్యేకించి స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీని వీడుతున్నారు. పార్టీ మీద వ్యతిరేకతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ప్రత్యేకించి ఎమ్మెల్యే హరిప్రియకు రెండవ సారి టికెట్ ఇవ్వడం జీర్ణించుకోలేకపోతున్నామంటూ స్పష్టం చేస్తున్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని బయ్యారం మండలం లో స్థానిక ప్రజాప్రతినిధులు మూకుముడి రాజీనామాలకు దిగారు. ఏకంగా తొమ్మిది మంది సర్పంచ్లు, ఇద్దరు ఎంపీటీసీలు,ఆరుగురు ఉప సర్పంచులు, ఐదుగురు వార్డు మెంబర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు బి ఆర్ ఎస్ కు గుడ్ బై చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతితులు మాట్లాడుతూ..ఎమ్మెల్యే దంపతులు స్థానిక ప్రజాప్రతిని సహకరించిన దాఖలు లేవని క్ ఆరోపించారు. క్యాంప్ ఆఫీస్ చుట్టూ తిరిగిన పనులు కాలేదని వాపోయారు. పార్టీ ఏకపక్షంగా సలహాలు చూసిన తీసుకోకుండా టికెట్ కేటాయించడం అన్నారు. అందుకే మూకుముడి రాజీనామాలకు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు. త్వరలో తమందరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అవసరమైతే శ్రీనివాస్ రెడ్డి కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆలోచిస్తామన్నారు. అందుకు సంబంధించిన ప్రెస్ నోట్ విడుదల చేశారు. రాజీనామా చేసిన వారితో కూడిన ప్రెస్ నోట్ విడుదలైంది. రాను రాను ఏమి జరుగుతుందో వేచి చూడాలి.

# 'కోరం'కు జననీరాజనం

**- గడపగడప విస్తృత ప్రచారం**
**- స్వచ్ఛందంగా స్వాగతించిన బొజ్జయిగూడెం ప్రజానీకం**
**- విజయం ఏకపక్షం అని పేర్కొంటున్న విశ్లేషకులు**





**(ఇల్లందు రూరల్-విజయం న్యూస్):**

మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్యకు జనం నిరాజనం పలుకుతున్నారు. ఎక్కడకి వెళ్లిన ప్రజానీకం బ్రహ్మరథం పడుతున్నారు. ఏ ఇంటికి పోయిన హారతితో స్వాగతిస్తున్నారు. ప్రజలందరు ఆశీర్వదిస్తున్నారు. బుధవారం ఇల్లందు మండల పరిధిలోని బొజ్జాయిగూడెంలో కోరం కనకయ్య విస్తృత పర్యటన చేపట్టారు. ఇంటికి ఒక మనిషి చొప్పున ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు బొజ్జయిగూడ నుంచి కిలోమీటర్లు దూరం. ఇక్కడే శంకుస్థాపన చేపించా, 9 నియోజకవర్గాలకు పరుగులు పెట్టేందుకు సీతారామ తయారైయ్యింది. ఇల్లందు నియోజకవర్గ మినహా మిగతా ప్రాంతాలకు నీరు పారే అవకాశం ఉంది. ఇల్లందుకు కనీసం చుక్క నీరు పారే అవకాశం లేదు. ఇప్పటికైనా ఆలోచించండి. కాంగ్రెస్ ఓటేసి రుణం తీర్చుకోండి. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపే 6 పథకాల అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది. ఇది గమనించి హస్తాం గుర్తుపై ఓటు వేయాలం టూ గడపగడపకు తిరుగుతూ ప్రజానీకంలో ఉత్తేజాన్నింపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి సైదులు, ఎంపీటీసీ మండల రాము, పూనం సురేందర్, ధనుంజయ్, కిన్నెర నరసయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**ఏన్కూరు, అక్టోబర్ 18(విజయం న్యూస్):**

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం అమ్మవారిని మహాలక్ష్మి దేవి అలంకారంలో అలంకరించారు. ఏన్కూరు, టిఎల్ పేట దేవాలయాల్లో కుంకుమ పూజ, జ్యోతిర్లాగర్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

